ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
23 ఫిబ్రవరి
2025





# గుట్టలో శయ్యాధివాసం... పుష్పాధివాసం!!



**గుట్టలో నాలుగో రోజుకు స్వర్ణగోపుర కుంభ సంప్రోక్షణ ఉత్సవాలు**

**నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విమాన స్వర్ణగోపురానికి మహాకుంభ సంప్రోక్షణ**

**నేడు శాంతి కల్యాణంతో ఉత్సవాలు ముగింపు**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో దివ్యవిమాన స్వర్ణగోపుర ఉద్ఘాటన కోసం 'పంచకుండాత్మక మహాకుంభాభిషేక సంప్రోక్షణ' మహెూత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. మహాకుంభ సంప్రోక్షణ పర్వాల్లో భాగంగా.. యాగశాలలో నిర్వహిస్తున్న 'పంచకుండాత్మక సుదర్శన నారసింహ యాగం' శనివారంతో నాలుగో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా దివ్యవిమాన స్వర్ణగోపురం వద్ద ఉదయం విమాన స్వర్ణగోపుర అలంకార పరికరాలు, బంగారు కలశాలకు 'ఏకాశీతి కలశ స్నపనం'.. సాయంత్రం 'శయ్యాధివాసం', 'ఫల పుష్పాధివాసం' పర్వాలను.. వానమామలై పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ ప్రధానార్చకులు నల్లంతిఘల్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వెంకటాచార్యుల అర్చకత్వంలో అర్చకులు.. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం నయనానందకరంగా నిర్వహించారు. మొదట ఉదయం యాగశాలలో తిరువీధి సేవ, చతుస్థానార్చన, విమాన అధిష్టాన పరివార విశేష హెూమాలు, మూలమంత్ర, మూర్తిమంత్ర హవనాలు.. సాయంత్రం సామూహిక శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం, ద్వారాది కుంభార్చన, జీవన్యాస, తత్వన్యాస, కళాన్యాస ప్రాణప్రతిష్ఠ హెూమాలు నిర్వహించారు. ఈ పూజల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఏకశిఖరవాసుడి స్వర్ణగోపుర ఉద్ఘాటనకు 'ఏకశీతి కలశ స్నపనం'

ఏకశిఖరవాసుడైన నారసింహుడి దివ్యవిమాన స్వర్ణగోపుర ఉద్ఘాటన కోసం పాంచరాత్ర ఆగమ శాస్త్రం పద్ధతులను అనుసరించి ఉదయం 'ఏకాశీతి కలశ స్నపనం' పర్వాన్ని ఆలయ అర్చకులు కనులపండువగా నిర్వహించారు. స్వర్ణమయ విమాన గోపురం వద్ద 81 కలశాలను వరుస క్రమంలో పెట్టి శుద్ధజలం, పంచామృతం, కస్తూరీ, చందనాది సుగంధ ద్రవ్యాలు, పలు రకాల ఫల రసాయనాలను ఒక్కటిగా చేసి కలశాలలో పోసి.. విష్ణు, మధుసూదన, త్రివిక్రమ, వామన, శ్రీధర మంత్రాలు, మూలమంత్ర, మూర్తిమంత్ర హవనాలతో మంత్రవేష్టితం చేశారు. అనంతరం మంత్రమయమైన కలశాలలోని శుద్ధజలంతో ప్రతిష్టాపనకు సిద్ధంగా ఉన్న స్వర్ణగోపుర అలంకార పరికరాలు, బంగారు కలశాలను అభిషేకం చేశారు. ఈ కైంకర్యం ద్వారా వాటి తేజస్సు పెరిగి ప్రతిష్టాయోగ్యత పెంపొందుతుందని అర్చకులు ప్రవచించారు. అంతకుముందు యాగశాలలో విమాన అధిష్టాన పరివార విశేష హెూమాలు, నీరాజన మంత్రపుష్పం, శాత్తుమరై నిర్వహించారు.

### శాస్త్రోక్తంగా 'శయ్యాధివాసం', ఫల 'పుష్పాధివాసం'

మహాకుంభ సంప్రోక్షణ పూజల్లో భాగంగా సాయంత్రం ప్రధానాలయంలో స్వామివారికి నిత్య ఆరాధనలు ముగిసిన అనంతరం.. సాయంత్రం 6 గంటలకు ప్రతిష్టాపనకు రెడీగా ఉన్న దివ్యవిమాన స్వర్ణగోపుర అలంకార పరికరాలు, బంగారు కలశాలకు ఆగమ శాస్త్రం ప్రకారం 'శయ్యాధివాసం' పర్వాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వర్ణగోపుర అలంకార పరికరాలు, స్వర్ణకలశాలను సర్వలక్షణ లక్షితమైన శయ్యపై వేంచేపు చేసి తెల్లని వస్త్రం, దర్పణం, ఫల, పుష్ప సుగంధ ద్రవ్యాలు ఉంచి పురాణ, చతుర్వేద పఠనాలు, సహస్రనామ జప పూజలు నిర్వహించి శయ్యాధివాసాన్ని వేడుకగా నిర్వహించారు. అనంతరం ఫల పుష్పాధివాసం కైంకర్యాన్ని జరిపారు. స్వర్ణగోపుర అలంకార పరికరాలు, బంగారు కలశాలను సుమధుర ఫలాలు, సుగంధ పుష్పాలతో అలంకరించి పలు రకాల ఆరాధనలతో ఫల, పుష్పాధివాసం పర్వాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు యాగశాలలో జీవన్యాస, తత్వన్యాస, కళాన్యాస, ప్రాణప్రతిష్ఠ హెూమాలు నిర్వహించి.. తిరువీధి సేవ ద్వారా స్వామివారిని ప్రధానాలయ ప్రవేశం గావించారు.



















ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 23 ఫిబ్రవరి 2025





# ఎస్.ఎస్.సీ విద్యార్థులకు పలు అనుకూల నిర్ణయాలు

## స్టేట్ గవర్నమెంట్‌కు థాంక్స్ చెప్పిన కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి



హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 విద్యాసంవత్సరానికి గాను 10వ తరగతి (%ూాజ%) పరీక్షల విధానంలో ముఖ్యమైన మార్పులను తీసుకువచ్చింది. ముఖ్యంగా విద్యార్థులకు అనుకూలంగా ఉండే విధంగా పలు సంస్కరణలను అమలులోకి తెచ్చినందుకు గాను పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారుగా వ్యవహరిస్తున్న గ్రీన్ అంబాసడర్ ఆఫ్ తెలంగాణ స్టేట్, ప్రముఖ విద్యావేత్త, %ు=ాహీూ% రాష్ట్ర సలహాదారుడు డాక్టర్ లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రభుత్వానికి, విద్యాశాఖ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**1. ఒకే బుక్‌లెట్ జవాబు పత్రం (24 పేజీలు)**

ఈ సంవత్సరం నుండి 10వ తరగతి పరీక్షలకు ప్రతి విద్యార్థికి 24 పేజీలున్న ఒకే బుక్‌లెట్‌ను అందిస్తున్నారు. దీని వలన విద్యార్థులు ఒక్కసారిగా పత్రాన్ని సమగ్రంగా నిర్వహించుకోవచ్చు. మల్టిపుల్ షీట్‌లు కలిగిన గందరగోళం పోయి, ఏకకాలంలో సమాధానాలు వ్రాసే విధానంలో పారదర్శకత పెరుగుతుంది.

ఈ మార్పు CBSE, ICSE వంటి జాతీయ బోర్డుల సరసన తెలంగాణను నిలబెడుతుందని డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ప్రశంసించారు.

2. పరీక్షల షెడ్యూల్ & విధాన మార్పులు

2025 మార్చి 6 నుంచి మార్చి 15 వరకు pre final పరీక్షలు జరుగుతాయి.

2035 మార్చ్ 21 నుండి 4th ఏప్రిల్ వరకు ఎస్ఎస్సి పరీక్షలు జరుగుతాయి

ప్రశ్నాపత్రాల సరళీకరణ, సమగ్ర మూల్యాంకనానికి అనువుగా మార్పులు చేపట్టారు. దీని వలన విద్యార్థులు సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడమే కాకుండా, ఉపాధ్యాయులు కూడా సమగ్రంగా మూల్యాంకనం చేయగలుగుతారు.

3. CGPA విధానాన్ని కొనసాగించాలన్న విజ్ఞప్తి

విద్యార్థులపై ఒత్తిడిని తగ్గించేందుకు CGPA విధానాన్ని కొనసాగించాలని డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

CBSE, ICSE బోర్డుల్లో కూడా అమలవుతున్న ఈ విధానం విద్యార్థుల సమగ్ర విలువలపై దృష్టిపెట్టేలా ఉంటుందని స్పష్టం చేశారు.

4. విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు

1. ఆత్మవిశ్వాసం & ఒత్తిడి తగ్గింపు: ఒకే బుక్‌లెట్ వలన విద్యార్థులు ప్రశ్నలకు అనుకూలంగా సమాధానాలు వ్రాసేందుకు పూర్తి సౌలభ్యాన్ని పొందుతారు.

2. పర్యావరణ పరిరక్షణ: అనవసర పేపర్ వృథా తగ్గుతుందని, దీని వలన పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటయ్యే అవకాశం ఉందని ప్రముఖులు అభిప్రాయపడ్డారు.

3. మెరుగైన మూల్యాంకన విధానం: సమగ్రంగా వ్రాసిన సమాధానాలను పరీక్షకులు సులభంగా విశ్లేషించవచ్చు. ఫలితంగా మూల్యాంకన నాణ్యత పెరుగుతుంది.

4. జాతీయ ప్రమాణాలకు సమీపంగా: ఈ మార్పులు CBSE, ICSE తరహాలో ఉంటాయి కనుక దేశంలోని ఇతర బోర్డుల తరగతులకు మారవలసిన విద్యార్థులకు సులభంగా అనుసంధానం అవుతుంది.

**5. ముగింపు**

ఈ సంస్కరణలు తెలంగాణలోని విద్యావ్యవస్థను మరింత పటిష్టంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దుతాయని డాక్టర్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి గారు ఆశాభావం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, విద్యాశాఖకు, సంబంధిత అధికారులకు చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రస్తుత విద్యార్థుల నుంచే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా ఇదో మంచిప్రయోజనకారి మార్గనిర్దేశమవుతుందని అభిప్రాయపడ్డారు.

**ధన్యవాదాలతో**

డాక్టర్ లయన్ కొమటి రెడ్డి గోపాల్ రెడ్డి,
(ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి జాతీయ సలహాదారు, గ్రీన్ అంబాసడర్ ఆఫ్ తెలంగాణ స్టేట్, TRSMA రాష్ట్ర సలహాదారు)

# గుట్ట శివాలయంలో నేటి నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**ఈ నెల 23 నుండి 28 వరకు**

**ఆరు రోజుల పాటు ఉత్సవాలు**

**స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం**

**చుట్టనున్న అర్చకులు**

**25న రామలింగేశ్వరస్వామి కల్యాణం**

**26న మహాన్యాసపూర్వక శతరుద్రాభిషేకం**

**27న లక్షబిల్వార్చన, రథోత్సవం**



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. ఇందుకోసం కొండపైన ఉన్న అనుబంధ ఆలయమైన పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానం(శివాలయం)లో ఆలయ ఆఫీసర్లు అన్ని ఏర్పాట్లు కంప్లీట్ చేశారు. ఈ నెల 23 నుండి 28 వరకు ఆరు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడానికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు, ఏర్పాట్లను ఫినిష్ చేశారు. మండుతున్న ఎండల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం శివాలయ ముఖ మంటపం మొత్తం చలువ పందిళ్ళు, భక్తుల దాహార్తి తీర్చడం కోసం తాగునీరును అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. కల్యాణం, బిల్వార్చన, రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించే భక్తుల కోసం స్పెషల్ ఆరేంజ్మెంట్స్ చేశారు.

**స్వస్తివాచనంతో మొదలు కానున్న ఉత్సవాలు**

శివాలయంలో ఆదివారం స్మార్త ఆగమ శాస్త్రం ప్రకారం.. మంగళవారం ఉదయం 11:30 గంటలకు స్వస్తివాచనంతో శివరాత్రి ఉత్సవాలకు అర్చకులు శ్రీకారం చుట్టనున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 24న ధ్వజారోహణం, భేరీపూజ, దేవతా ఆహ్వానం, అగ్నిప్రతిష్ఠ నిర్వహించనున్నారు. 25న ఉదయం 10 గంటల నుండి రుద్రహవనం జరిపించిన అనంతరం.. రాత్రి 7 గంటలకు రామలింగేశ్వరస్వామి కల్యాణం జరపనున్నారు. 26న శివరాత్రి సందర్భంగా.. ఉదయం నుండి రాత్రి వరకు అభిషేకాలు, రాత్రి లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకాలు నిర్వహించనున్నారు. 27న ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు లక్షబిల్వార్చన, రాత్రి 7:40 గంటల నుండి రథోత్సవం జరపనున్నారు. ఇక 28న మధ్యాహ్నం నిర్వహించే మహాపూర్ణాహుతి, డోలోత్సవంతో శివరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి.

**శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడానికి టికెట్లు**

శివాలయంలో ఈ నెల 23 నుండి 28 వరకు నిర్వహించే శివరాత్రి ఉత్సవాల్లో భక్తులు పాల్గొని నిర్వహించే పలు రకాల పూజలకు టికెట్లను ఆలయ ఆఫీసర్లు అందుబాటులోకి తెచ్చారు. శివకల్యాణ టికెట్ ధర రూ.516, అభిషేకం టికెట్ ధర రూ.300, శతరుద్రాభిషేకం ధర రూ.516, లక్షబిల్వార్చన టికెట్ ధర రూ.516గా ఆఫీసర్లు నిర్ణయించారు. ఒక్క టికెట్ పై దంపతులిద్దరికి మాత్రమే ప్రవేశం ఉంటుందని ఆఫీసర్లు వెల్లడించారు.



# పర్యావరణ భావజాలానికి అందివచ్చిన పురస్కారం

**ఆస్థిత్వం సంస్థ నుంచి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య**




హైదరాబాద్, ఫిబ్రవరి 21(రోమింగ్ న్యూస్): పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తున్న ఈపీడీసీ (ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ) కి రాష్ట్ర స్థాయి పురస్కారం దక్కింది. ఈ మేరకు వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ "ఆస్తిత్వం" నుంచి రాష్ట్ర స్థాయి పురస్కారం అందుకున్నారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ రవీంద్ర భారతి లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం పురస్కరించుకొని ఆస్తిత్వం సంస్థ తెలంగాణభాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఈ పురస్కారం కార్యక్రమం జరిగింది. బీ ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ కె. రాణి రజిత మాధురి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు రంగాలకు చెందిన దాదాపు 20మంది ఈ పురస్కారాలు అందుకున్నారు. కాగా ఈ కార్యక్రమంలో నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు. ఆడ పిల్లపై చిన్నచూపు తగదని, అందరూ సమానమనే భావన మాత్రమే మానవభివృద్ధి సూచి మెరుగుదలకు ఉపయోగపడుతుందన్న సందేశంతో ఈ సందర్భంగా ప్రదర్శించిన నాటిక ఆహుతులను, అతిథులను కట్టిపడేసింది.

# జనగామ రైల్వే ఉద్యోగి దుర్గేష్ రైలు ప్రమాదంతో మృతి



జనగామ,ఫిబ్రవరి 22: (రోమింగ్ న్యూస్) : జనగామ జనగామ నుండి ప్రతిరోజు సికింద్రాబాద్ కు రైల్లో వెళ్లి రైల్ నిలయంలో సీనియర్ అకౌంటెంట్ గా ఉద్యోగం చేస్తు ప్రతిరోజు రైల్లో వచ్చి పోయే జనగామ కు చెందిన దుర్గేశ్వరరావు (44 సంవత్సరాలు) శనివారం రైల్వే ప్రమాదంలో మృతి చెందారు. శనివారం డ్యూటీ ముగించుకుని రోజటి లాగే జనగామ రైల్వే స్టేషన్లో సాయంత్రం భాగ్యనగర్ రైల్ దిగుతూ ప్రమాదవశాత్తు ట్రైన్ కిందపడి మరణించారు. జనగామ లోని గణేష్ వాడ లో జనని స్కానింగ్ సెంటర్ సమీపంలో నివసించే దుర్గేష్ మరణ వార్త విని ప్రతిరోజు రైలు ప్రయాణం చేసే ఆయన స్నేహితులతో పాటు, పట్టణ ప్రజలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందరితో ప్రేమగా పలకరిస్తూ మాట్లాడే దుర్గేష్ మరణ వార్తను ఆయన దగ్గర వారి జీర్ణించుకోలేకపోతున్నారు. జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి జి ఆర్ పి పిసి నరేష్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎంతటి అనుభవం ఉన్న రైల్వేలో ఉద్యోగం చేస్తున్నా కూడా రైల్వే ఎక్కినా దిగినా ఎవరితో మాట్లాడకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, కదులుతున్న ట్రైన్ లో నుండి ఎక్కడంగానే దిగడం గాని చేయకూడదని ఈ సందర్భంగా రైల్వే ప్రయాణికులు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఎప్పుడు ఎవరిని ఏ రూపంలో మృత్యువు కబలిస్తుందో చెప్పలేమని కాబట్టి ఫోన్లు మాట్లాడుతూ చేయకూడదని అన్ని రకాలుగా జాగ్రత్తగా ఉండాలని ప్రయాణికులు గ్రహించాలి. అయితే

శనివారం రైల్వే ఉద్యోగి దుర్గేష్ మరణం ప్రమాదవశాత్తు జరిగినట్టుగానే పోలీసులు భావిస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
23 ఫిబ్రవరి
2025



# ఆల్ రౌండ్ డెవలప్ మెంట్ ఎస్.వీ.ఎన్ లక్ష్యం

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: విద్యార్థులలో దాగి ఉన్న క్రియేటివిటీని వెలుగులోకి తీసుకురావడానికి ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ సరికొత్త కార్యక్రమానికి శనివారం శ్రీకారం పలికింది. విద్యార్థులకు వారికి ఇష్టమైన రంగంలో శిక్షణ పొందేందుకు ఆకాశం కల్పిస్తూ లిటరరీ, కల్చరల్, స్పోర్ట్స్, ఎన్విరాన్మెంట్ రంగాలను నిర్ణయించి ఆ మేరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా సాహిత్య రంగంలో రాణించాలనుకున్న విద్యార్థిని విద్యార్థులు గ్రూప్ కోఆర్డినేటర్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకొన్నారు. అదే విధంగా కల్చరల్ ఈవెంట్లో ఇంట్రెస్ట్ ఉన్న విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునారు. స్పోర్ట్స్ రంగంలో రాణించాలనుకున్న విద్యార్థులు స్పోర్ట్స్ గ్రూప్ కోఆర్డినేటర్ వద్ద పేర్లను నమోదు చేసుకున్న కార్యక్రమం జరిగింది. చివరగా ఎన్విరాన్మెంటల్ సబ్జెక్టు అనేది ఇప్పుడు చాలా ప్రాధాన్యత కలిగిన అంశంగా మారిపోయింది. అందువల్ల ఎన్విరాన్మెంటల్ సబ్జెక్టు కోఆర్డినేటర్ను కూడా ఏర్పాటు చేశారు. ఆ విధంగా ఎన్విరాన్మెంట్ సబ్జెక్టు పైన ఇంట్రెస్ట్ ఉన్న విద్యార్థులు అక్కడ పేర్లను చేసుకున్నారు. వీరికి టీచర్లు గ్రూప్ కోఆర్డినేటర్లకు సమన్వయం చేస్తారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపల్ మాధురి, అకాడమిక్ డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న క్రియేటివిటీని వెలుగులోకి తేవడం ఆల్ రౌండ్ డెవలప్మెంట్ వేదికగా కార్యక్రమాలను రూపకల్పన జరుగుతుందని చెప్పారు.






















